క్లుప్తంగా

వ్యవసాధికారిగా శంకర్‌లాల్


శంకర్‌లాల్‌ను సన్మానించిన ఫర్టిలైజర్ అసోషియేషన్ సభ్యులు

చేవెళ్ల: మండల వ్యవసాధికారిగా శంకర్‌లాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏఓ తులసీ బదిలీపై పరిగి మండలకేంద్రానికి వెళ్లారు. ఆమె స్థానంలో శంకర్‌లాల్ వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన మండల వ్యవసాధికారికి మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాల అసోషియేషన్ సభ్యులు ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం శంకర్‌లాల్ మాట్లాడారు. మండలంలోని రైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయశాఖ ద్వారా రైతులకు సరైన సలహాలు, సూచనలు అందిస్తూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ దుకాణాల అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

బీసీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ

చేవెళ్ల: బీసీ గురుకుల కళాశాలలో ఫైన్‌ఆర్ట్స్ కోర్సులో ప్రవేశానికి ఈ నెల 24వ తేదీ వరకూ పొడిగించినట్లు ప్రిన్సిపాల్ జి.నర్సింహ తెలిపారు. ఈ కళాశాలలో బీఏ యానిమేషన్ విఎఫ్ఎక్స్ కోర్సు కూడా అందుబాటులో ఉన్నదని తెలిపా రు. ఆసక్తి గల విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేయాలని పేర్కొన్నారు. ఈ కోర్సుకు సంబంధించిన ఇతర వివరాలకు 9032644463, 9063242329 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

దండు బాల్‌రాజ్‌గుప్తాకు నివాళి


దండు బాల్‌రాజ్‌గుప్తా మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: షాబాద్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దండు బాల్‌రాజ్‌గుప్తా అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సోమవారం షాబాద్ గ్రామానికి వెళ్లి దండు బాల్‌రాజ్‌గుప్తా మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడల రాజేందర్‌గౌడ్, రవీందర్‌నాయక్, బండ మహేందర్‌గౌడ్, కమ్మరి శ్రీను, గౌరీశ్వర్, రాహుల్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావంతో ప్రశాంతత

మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్


శివలింగానికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ దంపతులు

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ భక్తి భావం పెంపొందించుకుంటేనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ పేర్కొన్నారు. శ్రావణ సోమవారం పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందూటి నరేందర్, మహేశ్వరి దంపతులు శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు శ్రావణ మాసం ఎంతో పవిత్రమైందన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన ఆలయం


కనకమామిడిలోని దత్తాత్రేయ దేవాలయంలో దర్శనం కోసం క్యూలో భక్తులు

మొయినాబాద్‌రూరల్: హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ శివ నామస్మరణతో సంగమేశ్వర దేవాలయం మారుమోగింది. శ్రావణ మాసం మూడో సోమవారం సందర్భంగా శివలింగానికి పుష్పార్చన, పూజలు నిర్వహించారు. దేవాలయంలో పూజారులు, వేదపండితులు గణపతి హోమం, ధ్వజస్తంభ పూజలు, గర్భగుడిలో అభిషేకాలు నిర్వహించారు.

దత్తాత్రేయ ఆలయంలో..

దత్తాత్రేయ దేవాలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం దత్తాత్రేయ స్వామిని భక్తులు అధిక సంఖ్యలో క్యూ లైన్లో నిల్చొని స్వామి వారిని దర్శించుకున్నారు.


చేవెళ్లలో తమ్ముడికి రాఖీ కడుతున్న చిన్నారి


షాద్‌నగర్: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రాఖీ కడుతున్న మహిళా నాయకులు


మొయినాబాద్‌రూరల్: అన్నలకు రాఖీ కడుతున్న చెల్లెలు

అన్నా, చెల్లెల్ల బంధమే రక్షాబంధన్

అన్నా, చెల్లెల్ల బంధానికి రక్షాబంధన్ ప్రతీక అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. సోమవారం రక్షాబంధన్ పండుగను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రతీ కుటుంబంలో ఆడపడుచులు అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంత రం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అక్కడ మంత్రి సీతక్క, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు.


షాద్‌నగర్: సోదరుడికి రాఖీ కడుతున్న అక్కచెల్లెళ్లు


షాబాద్: మాజీ సర్పంచ్ కావలి మల్లేశ్‌కు రాఖీ కడుతున్న సోదరి


కొందుర్గు: రావిర్యాలలో సోదరులకు రాఖీ కడుతున్న చిన్నారి


షాబాద్: మాజీ సర్పంచ్ రాములుకు రాఖీ కడుతున్న సోదరి


మొయినాబాద్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న చిన్నారి


చేవెళ్ల: శేరి నర్సింగ్‌రావు బ్రదర్స్‌కు రాఖీలు కడుతున్న సోదరీమణులు


చేవెళ్ల: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రాఖీ వేడుకలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, పర్యావరణ అవార్డు గ్రహీత రామక్రిష్ణారావు


షాబాద్: రుద్రారంలో తమ్ముడికి రాఖీ కడుతున్న సోదరి


చేవెళ్లలో చిన్నారులు...

తగ్గుతున్న రోడ్డు విస్తీర్ణం!

- గ్రామీణ రహదారులకు నిర్వహణ కరువు
- ఇరువైపులా పెరుగుతున్న కంప చెట్లు
- ప్రమాదాల బారిన వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


సిద్ధాపూర్ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

కొత్తూరు: రోడ్డు సౌకర్యం బాగుంటేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయి. ఆస్పత్రులు, ఇతర అత్యవసర సమయాల్లో గ్రామాల నుంచి పట్టణాలకు చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం చాలా అవసరం. కొన్నేళ్ల నుంచి గ్రామీణ రోడ్లకు కనీస మరమ్మతులు కరువయ్యాయి. దానికి తోడు రోడ్లకు ఇరువైపులా పెరిగి కంపచెట్లతో రోడ్డు విస్తీర్ణం తగ్గిపోతుంది. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినప్పటికీ ఈ విషయంలో అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టడం లేదు. పట్టించుకోవడం లేదని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 12 గ్రామ పంచాయతీలు 18 అనుబంధ గ్రామాలు, తండాలు ఉన్నాయి. పంచాయతీరాజ్ పరిధిలో 55.29 కిలోమీటర్ల మేర బీటీ, 10.07 సీసీ రోడ్లు, మరో 15.62 కిలోమీటర్ల మేర మెటల్‌రోడ్లు ఉన్నాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో సుమారు 43 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు ఉంది. రూ. కోట్లు వెచ్చించి గ్రామాలు, పట్టణాలకు వేసిన రోడ్లకు ఏళ్లుగా నిర్వహణ కరువైంది.

నిర్వహణలో అలసత్వం

ఎన్నో ఆందోళనలు, వినతుల మధ్య ఆయా గ్రామాలకు అధికారులు, పాలకులు రోడ్లను మంజూరు చేస్తున్నారు. రోడ్ల ఏర్పాటు తర్వాత సంబంధిత శాఖల అధికారులు వాటి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కొత్తూరు–సిద్ధాపూర్, జేపీ దర్గా–కొత్తూరు, తిమ్మాపూర్ రైల్వేస్టేషన్–జాతీయ రహదారితో పాటు పలు రోడ్లకు ఇరువైపులా చెట్లు పెరిగాయి. దానికి తోడు వర్షానికి మట్టి పేరుకుపోయి వెడల్పు తగ్గుతుంది. దీంతో అవి ఇరుకుగా మారడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

కంప చెట్లను కొట్టేయాలి



రోడ్లను కాపాడుకోవడంలో అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యత వహించాలి. ప్రతీ సంవత్సరం అధికారులు రోడ్ల పక్కన పెరిగే కంప చెట్లను తొలగింపజేయాలి. వర్షాల కారణంగా పేరుకు పోయిన మట్టిని తీసివేయించాలి.

– కర్రోళ్ల సురేందర్, కొత్తూరు

నిధులు మంజూరు కావు



పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్ల నిర్వాహణ కోసం ప్రత్యేకంగా ఎలాంటి నిధులు మంజూరు కావు. అయినప్పటికీ మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లను పరిశీలించి వాటి పరస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాల మేరకు మరమ్మతులు చేపడుతాం.

–హేమంత్, పంచాయతీరాజ్ ఏఈ, కొత్తూరు

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తప్పనిసరి

మాడ్గుల: వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యుడు మోహన్ సూచించారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడారు. కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వలన మలేరియా, డెంగీ, డయేరియా, కామెర్ల వంటి ప్రాణంతక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. డయేరియా సోకిన వారికి వాంతులు, విరేచనాలు అవుతాయని చెప్పారు. వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతో పాటు.. వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

ఆమనగల్లు: కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ముదిరాజ్‌సంఘం, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆమనగల్లు పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయాన్ని ఇటీవల పునర్నిర్మించారు. ఇందులో భాగంగా ఈ నెల 21 నుంచి 23 వరకు కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్‌సంఘం నాయకులు ఎర్రవోలు మహేశ్, రాజు, చిన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఫొటో.. ఎన్నో మధుర జ్ఞాపకాలు

జిల్లా, మండల అధ్యక్షులు లింగంగౌడ్, మల్లేశ్


ఫొటోగ్రఫీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న లింగంగౌడ్, కుర్వ మల్లేశ్, ఫొటో, వీడియో గ్రాఫర్లు

షాబాద్: ఒక్క ఫొటో ఎన్నో మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయని ఫొటో గ్రఫీ జిల్లా, మండల అధ్యక్షులు లింగంగౌడ్, కుర్వ మల్లేశ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగర్‌గూడలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పితామహుడు లూయిస్ డగ్యూరే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఫొటో లక్ష మెదళ్లను కదిలిస్తుంది, కోటి అక్షరాలలో చెప్పలేని భావాన్ని చూపిస్తుందన్నారు. ప్రతీ ఫొటో వెనుక ఓ జ్ఞాపకం..ఓ కథ..ఓ అనుభూతి దాగి ఉంటుందని తెలిపారు. అనంతరం ఫొటోగ్రఫి క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాము, ప్రవీణ్, శేఖర్, రవి, మల్లేష్, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్
- ఎస్సీ వర్గీకరణ తీర్పును పునర్ సమీక్షించాలి
- 21న భారత్ బంద్ విజయవంతం చేయాలని పిలుపు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న భీమ్‌సేన ట్రైబల్ ఆర్మీ

షాద్‌నగర్: సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన తీర్పును న్యాయస్థానం పునర్‌సమీక్షించాలని ఆయన కోరారు. భీమ్‌సేన ట్రైబల్ ఆర్మీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించనున్న దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని మహేష్ మాల పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు. ఈ తీర్పు రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని బలహీన పరిచి రిజర్వేషన్లను తొలగించి ఎస్సీ, ఎస్టీలకు ఆర్థికంగా, సామాజికంగా అణిచివేసే కుట్ర తప్ప మరొకటి కాదన్నారు. దీనిని ప్రతీ ఒక్కరు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద్, శేఖర్, కేశవులు, మూర్తి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిగూడ, సంకెపల్లిగూడలో బోనాలు


మల్లారెడ్డిగూడలో పోతరాజుల విన్యాసాలు

షాబాద్: వర్షాలు పుష్కలంగా కురియాలి.. పాడి, పంట బాగుండాలి పిల్లాజల్లాను సల్లంగా చూడాలే తల్లీ... అంటూ షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, సంకెపల్లిగూడ గ్రామాల్లో సోమవారం సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున పోచ్చమ్మ బోనాలు సమర్పించారు. డోలు, డప్పు, బాజా భజంత్రీలతో గ్రామంలోని ప్రదాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో వెలసిన గ్రామ దేవతల వద్ద చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో గ్రామంలో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ముద్దెంగూడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మల్లారెడ్డిగూడ, సంకెపల్లిగూడ గ్రామాల మాజీ సర్పంచులు చందిప్ప జంగయ్య, కుమ్మరి దర్శన్, పరిగి గణేష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు గోపాల్, రాపోల్ నర్సింలు, రాజు, ప్రవీణ్, రాఘవరెడ్డి, బాల్‌రాజ్, రాఘవేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి

రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్‌గౌడ్


కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

మొయినాబాద్: సమసమాజం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో ఉత్సవాలు నిర్వహించారు. సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి జయంతి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం కోసం పాపన్నగౌడ్ చేసిన పోరాటం అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఓబీసీ సెల్ చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ వెంకటేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు మోహన్‌గౌడ్, గణేష్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు రామకృష్ణగౌడ్, మాణయ్య, హన్మంత్‌రెడ్డి, మహేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.